https://epaper.eenadu.net

గుంటూరు తూర్పు

17 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో ఈనెల 17వ తేదీ నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై పూర్తిగా నిషేధం అమలవుతుందని సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాలమేరకు కౌన్సిల్ హాల్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ప్రజారోగ్య విభాగం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఎంవోహెచ్ మాట్లాడుతూ వ్యాపారులందరికీ నిషేధం గురించి తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే అపరరాధ రుసుం విధించాలన్నారు. సమావేశంలో ఎంహెచ్‌వో డాక్టర్ సురేష్, బయాలజిస్ట్ శేషయ్య పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి..(కిలో రూ..లలో) టమాట 25, వంగ 35, బెండ 18, పచ్చిమిర్చి 50, కాకర 44, బీర 40, క్యారెట్ 47, క్యాబేజీ 25, దొండ 34, బంగాళదుంప 23.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..
ప్రగతి IVF సెంటర్
ADVANCED FERTILITY TREATMENT
సంతాన సాఫల్య వైద్య విధానంలో వచ్చిన ఆధునిక పరికరాలతో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో..
IUI IVF ICSI CRYOPRESERVATION
Dr. Anitha Kolla
MD., OBG., DRM, Fertility Specialist
ప్రగతి హాస్పిటల్
ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. సెల్: 9000697799, ఫోన్: 0863-2264964

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందన: ✔ సంగడిగుంట మూడోలైన్‌లో రెండురోజులుగా చెత్తకుప్పలు అలాగే ఉండటంతో వీధి అపరిశుభ్రంగా మారుతుందని స్థానికులు హర్షవర్ధన్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు ఎత్తించి తరలించారు.
✔ సీతానగర్ 4వలైన్‌లో పైడికాల్వల్లో పూడిక తీయకపోవడంతో మురుగునీటి పారుదలకు ఆటంకం ఏర్పడి దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని స్థానికులు భాను 'మేమున్నాం.. మీకుతోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్య ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాల్వల్లో పూడిక తీయించారు. - **నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే**

సెల్లార్లలో నిర్మాణాలు.. రహదార్లపైనే వాహనాలు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

నగరంలో అనేక ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాల సెల్లార్లలో అనధికార నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది కొందరు మాత్రం అవినీతిలో కూరుకుపోయి అనధికార నిర్మాణాలను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న వాణిజ్య ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

గుంటూరువారితోట వద్ద బహుళ అంతస్తుల భవనం సెల్లార్‌లో దుకాణాలు

ఎన్ని ఫిర్యాదులు అందినా..

ప్రణాళికాధికారులకు ఎన్ని ఫిర్యాదులు వస్తున్నా.. సెల్లార్ అనధికార వినియోగంపై దృష్టి సారించడం లేదు. ఫలితంగా నగరంలోని కొత్తపేట, ఓల్డ్‌క్లబ్‌రోడ్డు, గుంటూరువారితోట, పాతబస్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో రహదార్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమై ఫిర్యాదులు వచ్చిన వెంటనే ఆయా సెల్లార్లను పూర్తిగా తొలగించేలా చర్యలు చేపట్టేవారు. ప్రస్తుతం ఇలాంటి చర్యలు చేపట్టిన దాఖలాలేదు. తూర్పులోనే కాకుండా పశ్చిమ నియోజకవర్గంలోని లక్ష్మీపురం, బృందావన్‌గార్డెన్స్, బ్రాడీపేట, అరండల్‌పేట ప్రాంతాల్లో కూడా సెల్లార్ ఆక్రమణలతో జనాలకు అవస్థలు తప్పడం లేదు. ఓవైపు భారీ అభివృద్ధి పనులు చేపడుతుండగా.. ప్రత్యామ్నాయ రహదార్లపైనే పార్కింగ్ సమస్యలు వస్తున్నా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఏమాత్రం పట్టడం లేదు.

అక్కడే ల్యాబ్‌లు, దుకాణాలు..

కొత్తపేట ఓల్డ్‌క్లబ్ రోడ్డు, గుంటూరు వారితోట ప్రాంతాల్లో ఎక్కువగా ఆసుపత్రుల భవనాలు ఉండగా వీటికి కనీస పార్కింగ్ సదుపాయం కూడా లేదు. భవన నిర్మాణ సమయంలో సెల్లార్ పార్కింగ్ అనుమతులు తీసుకుని..తర్వాత ల్యాబ్‌లు, మెడికల్ దుకాణాలు, బిల్ కౌంటర్లు ఏర్పాటు చేసుకున్నారు. దీనితో వాహనదారులు రహదార్లకు పక్కగా మార్జిన్‌పై వాహనాలను గంటలపాటు నిలిపి ఉంచుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు నోపార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేసినా వాటిని లెక్క చేయడం లేదు. ఇవేకాకుండా పాతబస్టాండ్ కూడలి, మూర్తి ఫ్యాషన్స్ రోడ్డులో సెల్లార్లలోనే వ్యాపారాలు చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సెల్లార్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక కార్యాచరణ చేపట్టి నిబంధనలు అతిక్రమించి ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించేలా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

Happy Independence Day
9177408565, 96426 56449, 9394175296
ESTB 2012
PLNM Degree College
Affiliated to Acharyana Nagarjuna University since 2002
Regular PG Courses
MA Social Work MA Engish M.Com.
B.Com. General B.Sc. Computer Applications Artificial Intelligence Computer Science
Online Admissions - 18 Aug
Fee Concession for Poor
BA Special English BA History
Distance Education AU - Exam Centre Code: 149
Get A Grade in first two Semesters in major courses (all) of UG and earn a Scholarship

జీఎంసీలో అంతర్గత బదిలీలు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ విభాగాల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులను అంతర్గత బదిలీ చేస్తూ కమిషనర్ మయూర్ అశోక్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, విద్య విభాగాల సూపరింటెండెంట్లు, అకౌంటెంట్లు, మేనేజరు బదిలీలు చేశారు. ఇందులో సీనియారిటీని పరిగణనలోకి తీసుకోలేదని, ఒకే విభాగంలో దీర్ఘకాలంగా చేసేవారిని అదే విభాగంలో నియమించడంతో అవకతవకలు పెరిగే అవకాశం ఉందని విమర్శలు వస్తున్నాయి.

భాజపా రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నేతలకు చోటు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రకటించిన పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన ముగ్గురికి స్థానం లభించింది. ప్రత్యేక ఆహ్వానితులుగా జూపూడి రంగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా యడ్లపాటి స్వరూపరాణి, పాలపాటి రవికుమార్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి నాయకులు అభినందనలు తెలిపారు.

పెట్రోలు బంకుల్లో తనిఖీ

ఈనాడు కథనానికి స్పందన

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగరంలోని పెట్రోలు బంకులపై శుక్రవారం తూనికలు, కొలతలు, పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. 'ఈనాడు'లో శుక్రవారం 'పెట్రోలులో కోత... వినియోగదారులకు వాత' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నగరంపాలెం, పాతబస్టాండు సెంటర్, కింగ్స్ హోటల్ సెంటర్, హిందూ కాలేజీ సెంటర్లలోని పెట్రోలు బంకుల్లో కొలతలను తనిఖీ చేశారు. నిర్వాహకులు పెట్రోలు మీటర్లు చూపే మిషన్లను ఏమైనా సరి చేశారా అని అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో తూనికలు, కొలతల శాఖ గుంటూరు అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.అల్లు రయ్య, పల్నాడు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ సునీల్‌రాజులతోపాటు పౌరసరఫరాలశాఖ అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కె.సుబ్బారావు B.Sc., P.T. ఫిజియోథెరపిస్టు
ఫిజియోథెరపి & పెయిన్ క్లినిక్
4వ లైను, సాంబశివపేట, Opp. ఉమెన్స్ కాలేజీ, గుంటూరు.
Ph: 0863-2356582, 9848445412.
మెంటామూవ్ మరియు మాట్రిక్స్ - రిధమస్ - థెరపీ(జర్మనీ)
పక్షవాతం మరియు నొప్పులకు మెడ నొప్పి, కాలుజాలు, కీళ్ళనొప్పులు, మోకాళ్ళు నొప్పులు, నడుము నొప్పులు, భుజము నొప్పులు, పోలియో, మూతివంకర, మెదడువాపు, స్పైయిన్స్, పక్షవాతము మొదలగు వాటికి కరెంటు చికిత్స (ఫిజియోథెరపి) చేయబడును.

భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ తత్వం

ఎన్టీఆర్ సర్కిల్,న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమర యోధులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. అంజుమన్ ఏ ఇస్లామియా ఆధ్వర్యంలో అంజుమన్ విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అంజుమన్ పాఠశాల నుంచి హిమని సెంటర్ వరకు విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కులం, మతం, భాష ఏదైనా మనందరి గుర్తింపు ఒక్కటే... అందరం భారతీయులమని స్పష్టం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం అనే మన భారతీయ తత్వాన్ని ప్రతిఒక్కరూ ఆచరించాలన్నారు.

ప్రదర్శన ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

తిరంగా యాత్రలో ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

గుంటూరు రూరల్: గోరంట్ల సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థినులు ప్రజలకు పతాకాలు అందజేశారు.

నగరపాలకసంస్థ: దేశ స్వాతంత్ర స్ఫూర్తి, త్రివర్ణ పతాక గౌరవాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే ఉద్దేశంతో 'హర్ ఘర్ తిరంగా' నిర్వహించడం జరుగుతుందని అదనపు కమిషనర్ ఐ.కిషోర్ తెలిపారు. నగరంలో ర్యాలీ నిర్వహించారు.

గుంటూరు నగరం: కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా గోరంట్లలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు, హెల్మెట్లు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానికులకు 500 మొక్కలు అందజేశారు. ప్రమాదాల నివారణకు 100 మందికి ఉచితంగా హెల్మెట్లు అందించారు. విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండా చేతబూని ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపల్ నాగమణి పాల్గొన్నారు.

జాతీయ పతాకాలు పంపిణీ చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాలి

గుంటూరు నగరం: స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రజలందరికీ దక్కాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో 80 ఏళ్ల స్వాతంత్ర్యం- ఒక పరిశీలన అంశంపై శుక్రవారం ఏర్పాటు చేసిన చర్చాగోష్ఠిలో ఆయన మాట్లాడారు. నేటి పాలకులు దేశ ప్రజల్లో ద్వేష భావన పెంపొందిస్తున్నారన్నారు. దేశంలో రాజ్యాంగ విలువలకు విఘాతం కలుగుతుందన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కేవీ లక్ష్మణరావు మాట్లాడుతూ గత 79 సంవత్సరాల్లో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయన్నారు. మానవాభివృద్ధిలో ప్రపంచంలో దేశం 136వ స్థానంలో ఉందన్నారు. వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభానికి గురవుతుందన్నారు. సామాజిక న్యాయంతో పాటు సమ్మిళిత అభివృద్ధికి కృషి జరగాలన్నారు. సమావేశంలో లక్ష్మణరెడ్డి, విశ్రాంత ప్రొఫెసర్ డీఏఆర్ సుబ్రహ్మణ్యం, గిరిజన నేత చంద్రానాయక్, మానవత పూర్వ కోశాధికారి సాయిరాం, పీవీ రమణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి మాణిక్యవరప్రసాద్

శ్రీ జి వి ఆర్ చౌదరి
మెడికల్ స్టోర్స్
జిన్నాటవర్, ట్రంక్ రోడ్, గుంటూరు - 522 001. ఫోన్: 8500802929, 9030802929
డైమండ్ జూబ్లీ వేడుకలు
75th YEARS OF TRUST, CARE & COMMITMENT
1951 – 2026
ఏడున్నర దశాబ్దాలుగా, మేము నాణ్యమైన మందులు మరియు నమ్మకమైన సేవతో తరతరాలకు సేవలందిస్తున్నాము.
సేవ - శ్రద్ధ - నమ్మకం
మీకు అందించే మందులు 100% నమ్మకంగా ఉన్నాయని మేము హామీ ఇస్తున్నాము. మీ ఆరోగ్యం, మా బాధ్యత.
WE OFFER UP TO 20% డిస్కౌంట్
ON ALL BRANDED COMPANY MEDICINES
QUALITY MEDICINES TRUSTED SERVICE
శ్రీ జి వి ఆర్ చౌదరి మెడికల్ స్టోర్స్
మీ ప్రిస్క్రిప్షన్ వాట్సాప్ చేయండి
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
మాకు ఎలాంటి బ్రాంచీలు లేవు.
For Enquiry 9030802929
త్వరిత & సురక్షిత డెలివరీ - మీ ఇంటి వద్దకే.
నాణ్యమైన ఔషధాలు
విశ్వసనీయ సేవలు
75 సంవత్సరాల అనుభవం
మీ ఆరోగ్యమే మా ప్రాధాన్యం
★ ఒకే సంస్థ • ఒకే చిరునామా • 75 సంవత్సరాల విశ్వాసం ★
1951 నుండి అదే చిరునామాలో మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ...
జిన్నాటవర్, ట్రంక్ రోడ్, గుంటూరు - 522 001.
ఫోన్: 8500802929, 9030802929
75 YEARS OF SERVICE

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

కరపత్రాలను అందజేస్తున్న రుద్రకోటి సదాశివం తదితరులు

పట్నంబజారు: కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు. పాత గుంటూరు, చౌత్రా సెంటర్, సంగడిగుంట, పొన్నూరురోడ్డు తదితర ప్రాంతాల్లోని సెలూన్ షాపులకు వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 69 ద్వారా 200 యూనిట్లకు ఉచిత విద్యుత్తును పెంచారన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల పాలకమండళ్లలో సభ్యులుగా నాయీ బ్రాహ్మణులకు ఒకరికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని రూ.20 వేల నుంచి రూ.25 వేలకు ప్రభుత్వం పెంచిందన్నారు. నాయకులు కందుకూరి వెంకట్, అద్దంకి రవి, కాంతికిరణ్, పవన్, మల్లాది నాగరాజు, కొమ్మూరి శ్రీధర్ పాల్గొన్నారు.

కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించాలి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకుంటే సమస్యలను తొలిదశలోనే గుర్తించి మెరుగైన చికిత్స అందించవచ్చని శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ ప్రియా అగర్వాల్ అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని శ్రీశారదనికేతనంలో శుక్రవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మానవత గుంటూరు శాఖ ఛైర్మన్ వజ్రాల వెంకటనాగిరెడ్డి, మానవత మెడికల్ క్యాంప్స్ ఛైర్మన్ ధనుంజయరెడ్డి, అవయవ దాన కమిటీ ఛైర్మన్ డాక్టర్ కల్పన, శంకర కంటి ఆసుపత్రి ప్రతినిధి కాళీప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మొండిగేటు సమస్యకు శాశ్వత పరిష్కారం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఐదు దశాబ్దాల పాటు పెండింగ్‌లో ఉన్న మొండిగేటు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. గుంటూరు తూర్పులో దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోని మొండిగేటు డ్రెయినేజీ సమస్యకు రూ.6.23 కోట్ల రైల్వే శాఖ నిధులతో ఆధునికీకరణ పనులకు ఆయన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌తో కలిసి శుక్రవారం భూమిపూజ చేశారు. పెమ్మసాని మాట్లాడుతూ 'గుంటూరు నగరంలోని పీకలవాగు నుంచి వచ్చే మురుగునీరు మొండిగేటు మీదుగా వెలుపలకు వెళ్తుంది. స్థానికులు పడుతున్న బాధల్ని దగ్గరుండి చూశాం. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎక్కువ మురుగు వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లగానే నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించింది. రాజీవ్‌గృహకల్ప, గొట్టాల రోడ్డు, వెంకట్రామా థియేటర్, జియావుద్దీన్ నగర్ తదితర ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతంలో రూ.2 కోట్ల వంతున అభివృద్ధి పనులు చేపట్టా'మని వివరించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎక్కడెక్కడి నుంచో వచ్చే మురుగునీటితో పాతగుంటూరు వాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏర్పాటు, నందివెలుగు ఆర్వోబీ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. రైల్వే అదనపు డీఆర్ఎం రమేష్ మాట్లాడుతూ మొండిగేటు సమస్య పరిష్కారానికి నిధులు మంజూరయ్యాయని, పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామన్నారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఏపీ ఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, ఎల్లావుల అశోక్, తాడికొండ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన పెమ్మసాని చంద్రశేఖర్, మహమ్మద్ నసీర్

HONDA
INDEPENDENCE DAY OFFER
సంతోష్ హోండా వారి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
₹1947/- చెల్లించి హోండా యాక్టివాను సొంతం చేసుకోండి
UPTO ₹10000 INSTANT CASH BACK
HDFC BANK IDFC FIRST Bank
❖ ₹.1947/- డౌన్‌పేమెంట్ ❖ తక్కువ వడ్డీ
❖ 36 నెలల వరకు E.M.I. ❖ అత్యధిక ఎక్స్‌ఛేంజ్ బెనిఫిట్
❖ తక్షణ డెలివరి ❖ స్పాట్ ఫైనాన్స్ ❖ స్పాట్ రిజిస్ట్రేషన్
ACTIVA 110 CC Standard
T&C apply
SV ADS @ 98465 03336
సంతోష్ హోండా
కొత్తపేట, గుంటూరు.
98857 31777
63005 79916

'బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న భాజపా'

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నారని డీసీసీ అధ్యక్షుడు యన్నం సుధీర్‌బాబు ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లోని హల్దానీ రామ్‌లీలా మైదానంలో ఈనెల 8న కాంగ్రెస్ సభ జరిగిన వేదికపై కొందరు హోమం నిర్వహించి, శుద్ధీకరణ పేరిట చేసిన చర్యను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనకు నిరసనగా శుక్రవారం నగరంలో నిర్వహించిన సత్యాగ్రహ మార్చ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఖలీల్, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, వణుకూరి శ్రీనివాసరెడ్డి, గడ్డం పాల్, రత్తయ్య, యలమంద, దిలీప్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ మార్చ్ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

'డీఎస్సీపై వైకాపా అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మరు'

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: డీఎస్సీ నియామకాలపై వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జీడీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. డీసీఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డీఎస్సీ నియామకాలపై వైకాపా చేస్తున్న ఆరోపణలు రాజకీయ దుష్ప్రచారంలో భాగమేనన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.

శ్రావణమాసం పూజలు

నెహ్రూనగర్, పట్నంబజారు: నగరంలోని ఆలయాల్లో శుక్రవారం శ్రావణమాసం వేడుకలు వైభవంగా నిర్వహించారు. తొలి శుక్రవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు.

కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో కుంకుమార్చనలు

పట్నంబజారు: శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లోని గోశాలలో గోపూజ, గోసేవ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తడవర్తి రాంబాబు, అధ్యక్షుడు కె.వి.బ్రహ్మం, రాధాకృష్ణయ్య, మహంకాళి శ్రీనివాసరావు, మద్ది సాయిరమేష్, చామర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన ఆలయం
ప్రత్యేక అలంకరణలో బాలాత్రిపురసుందరీదేవి
గోపూజ చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ST. PATRICK'S HIGH SCHOOL
GUNTUR
KNOWLEDGE RULES THE WORLD
Transport Facility
మా విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.
IIT & NEET Foundation
Nursery to 10th Class
Lalapet & IPD Colony, Guntur. Cell: 9703754657

SREE SARADA SCHOOLS
Indentity for the real education redefined
80th Happy INDEPENDENCE DAY
SINCE 1972
0863-2227232
Nehrunagar 5th lane, Guntur

15 AUGUST HAPPY INDEPENDENCE DAY
80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
A REVOLUTION IN EDUCATION BEGINS...
INTRODUCING
OLIVE SCHOOL
ONLY 200 STUDENTS PER CAMPUS
Not a School. A Mentorship Campus.
No crowded classrooms
Individual Growth Monitoring
1:10 Mentor Ratio
Play-based Learning and Early Literacy
Personal Attention for Every Child
Focus on Holistic Growth
We don't have teachers. We have MENTORS who build every child
Happy Child | Healthy Child | Holistic Child
SEE MENTORSHIP IN ACTION
OLIVE GLOBAL SMART SCHOOL
Call Now: 90004 41177
Nehru Nagar - 5th Lane, Guntur

బ్యాంక్ ఆఫ్ బరోడా | లక్ష్మీపురం బ్రాంచి
Bank of Baroda
డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు - 522007, ఏపి. ఫోన్: 0863-2272003, E-Mail: lakshm@bankofbaroda.com
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు
అనుబంధం-IV-ఎ (రూల్ 8(6) & 9(1) చూడవలెను)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) & 9(1) లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" మరియు "సహాయం లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.
ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: మెస్సర్స్ మీనాక్షి ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: శ్రీ పలవాయి హరికృష్ణ, రిజిస్టర్డ్ ఆఫీస్ & నివాస చిరునామా: డోర్ నెం: 5-76-4-ఏ/1, మొదటి అంతస్తు, 4వ లైన్, పండరీపురం, గుంటూరు, ఏపి-522002. ప్లాంట్/గోడౌన్ చిరునామా: మెస్సర్స్ మీనాక్షి ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: శ్రీ పలవాయి హరికృష్ణ, కేరాఫ్: డోర